తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

సోమవారం 5-05-2024 పేజీ :-20

# నేడు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

**-డిసీసీబీ చీద్యక్షుడు చిక్కుడు జుయాకృష్ణ**



**నాగర్ కర్నూల్, టౌన్ - మే 04 ప్రజా జ్యోతి :** నేడు(సోమవారం)మే 5 నాగర్ కర్నూల్ మండలం మంతటి చౌరస్తాలో గల తేజ కన్వెన్షన్ హాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు డిసిసిబి అధ్యక్షుడు,అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సమావేశానికి మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎంపీ మల్లురవి తోపాటు జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొంటున్నారని పార్టీ నాయకులందరూ 10 గంటలకు సమావేశానికి హాజరుకావాలని ఆయన సూచించారు.

# భక్తి శ్రద్ధలతో బొడ్రాయి ప్రతిష్ట



**నాగర్ కర్నూల్, మే 04 ప్రజా జ్యోతి :** అచ్చంపేట పట్టణంలో మహా త్రిపుర సుందరి స్వరూపమైన గ్రామ బొడ్రాయి,నాభిశిల సమేత పోచమ్మ అమ్మవారి ఆలయ పున నిర్మాణం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అచంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీ కృష్ణ,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కుచుకుళ్ల రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అచ్చంపేట పట్టణం తో పాటు,గ్రామాలలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని,ప్రతి గ్రామంలో గ్రామ దేవతల పండుగలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

# రెండ్రోజులు వర్షసూచన

ఉపరితల ద్రోణి ప్రభావంతో గ్రేటర్‌లోని పలు చోట్ల ఈదురు గాలులతో కూడిన తేలికపాటి జల్లులు కురిశాయి. ఈ ప్రభావంతో రాగల మరో రెండు రోజులు నగరంలోని పలు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. కాగా, నగరంలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు గరిష్ఠం 35.2, కనిష్ఠం 25.0 డిగ్రీలు, గాలిలో తేమ 48 శాతంగా నమోదైనట్లు వెల్లడించారు.






# పంచాయతీల్లో.. పైసల్లేవ్..!

**ప్రజా పాలన ప్రభుత్వంలోనూ నిధుల కొరత**

- గ్రామాలలో కుంటుపడుతున్న పాలన
- నెలల తరబడి ఇబ్బందులు.. నిధుల విడుదలలో జాప్యం
- గ్రామాల్లో పెరిగిపోతున్న సమస్యలు
- పంచాయతీ కార్మికులకు జీతాలు లేని దుస్థితి
- ప్రభుత్వ తీరుపై గ్రామీణ ప్రజల అసంతృప్తి
- గ్రామ కార్యదర్శులకు తప్పని తిప్పలు
- పారిశుద్ధ్య పనులకు సొంత డబ్బులు ఖర్చు చేస్తున్న కార్యదర్శులు

గ్రామాల అభివృద్ధికి సరిపడే నిధులు.. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం గ్రామాలు కొట్టు మిట్టాడుతున్నాయి. గత ఆగస్టు నుంచి నిధులు విడుదల కాకపోవడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదల చేయకపోవడంతో గ్రామ కార్యదర్శులు ఆర్థికంగా చతికిలబడ్డారు. చేసిన పనులకు బిల్లులు రాక ప్రత్యేక అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీల్లో ప్రస్తుతం పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వని పరిస్థితి నెలకొంది. నిధుల కొరత కారణంగా గ్రామాల్లో సమస్యలు కుప్పలు తెప్పలుగా పెరుకుపోయాయి. ట్రాక్టర్లలో డిజిల్ లేకపోయినా వాటి ఫలితం ప్రజలు అనుభవించక తప్పని పరిస్థితిలు నెలకొన్నాయి. ఇంతకాలం కార్యదర్శిలు సొంతంగా వేచించిన ఖర్చులు తిరిగి రాక రాక పోగా, నగదు చెల్లించకుండా సామాగ్రిని ఇచ్చేందుకు షాపుల నిర్వాహకులు నిరాకారిస్తుండడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయే పరిస్థితి నెలకొంది.

మిగతా 12లో

ప్రజా జ్యోతి



# రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్, మే 04 ప్రజా జ్యోతి :** తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల పంట రుణమాఫీ చేసిందని పెట్టుబడి కోసం రైతులకు రైతు భరోసా అందించడంతోపాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తుందని,ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోని,దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి:జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే04:** నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలో దొంగతనాల నిర్మూలన గురించి పోలీస్ పెట్రోలింగ్ పెంచడం జరిగింది అని మరియు గ్రామాలలో, పట్టణ కేంద్రంలోని కాలనీలలో ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన అనుమానిత వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీస్ వారికి డయల్ 100 లేదా 24ి7 పోలీసు కంట్రోల్ రూమ్ %చీశీ%.8712670399 కి, లేదా సంబంధిత లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ గారు తెలిపారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో పూర్తిస్థాయి పెట్రోలింగ్ పెంచడం జరిగిందని పెట్రో కార్ పెట్రోలింగ్, బ్లూ కోట్స్ పెట్రోలింగ్, అలాగే మఫ్టీలో పోలీసులను మరియు టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు. దొంగతనాల నిర్మూలనకు పూర్తిస్థాయి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. అలాగే పాత నేరస్తుల పై నిఘా ఏర్పాటు చేసి ప్రతిరోజు వారిని తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఎవరైనా గ్రామాలలో ఎక్కువ రోజులు ఇండ్లకు తాళం వేసి టూర్లు లేదా బంధువుల ఊర్లకు వెళ్లినచో సంబంధిత లోకల్ పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని ఆయ ఏరియాల్లో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. గ్రామాలలో ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు చేయడానికి భయపడతారని మరియు అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలించడానికి అవకాశం ఉంటుంది కావున ప్రతి గ్రామంలో ప్రజలు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ కోరారు.

# అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**నాగర్ కర్నూల్, టౌన్ - 04 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 436 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 12 సంవత్సరాలుగా 1654 మంది అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్నారని తక్షణమే వారికీ ఉద్యోగ భద్రత కల్పించాలని,పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాన్ని విడుదల చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అతిథి అధ్యపక సంఘం నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ ఆదివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి విన్నవించారు.అనంతరం నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యల్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ మీ సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, మీకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. అనంతరం అతిథి ఆధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రామీణ పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చాలీ చాలని వేతనాలతో పనిచేస్తూ ఇతరఉద్యోగులతో సరిసమానంగా మేము కూడా పని చేస్తున్నప్పటికి డిసెంబర్ నుంచి మార్చి వేతనాలు పెండింగ్లో ఉన్నాయి.వాటిని వెంటనే విడుదల చేస్తూ, మరియు రెగ్యులర్ అధ్యాపకుల వల్ల డిస్టర్బ్ అతిథి అధ్యాపకులకు ఆడ్జస్మెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉన్నత ఫలితాలను సాధించేందుకు సాధారణ విద్యార్థులు సైతం మంచి ఫలితాలు సాధించేందుకు అహర్నిశలుగా శ్రమించామని అతిథి అధ్యాపకుల బ్రతుకులు అధ్వానంగా మారాయని,కుటుంబాలను పోషించుకోలేక,ఉద్యోగం ఉంటుందో పోతుందో, అనే సందిగ్ధలో కాలం వెళ్ళదీయాల్సిన దుస్థితి తలచిందన్నారు.ప్రధానంగా ప్రస్తుతం మమ్మల్ని వెంటాడుతున్న రెండు సమస్యలు తక్షణమే పరిష్కరించాలాన్నారు.కార్యక్రమంలో కావలి కృష్ణ,కందికొండ గీత తదితరులు పాల్గొన్నారు.



# 18ఏళ్ల తర్వాత కలిసిన బాల్య మిత్రులు

**మద్దూర్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే04:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 2006-2007సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం (గెట్ టు గెదర్) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఒకే వేదికపై కలుసుకోవాలన్న ఆలోచనతో గత వారం రోజుల నుంచే పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకొని 18 సంవత్సరాల తర్వాత వాట్సాప్ గ్రూప్ ద్వారా పరిచయమైన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఆదివారం రోజు గెట్ టు గెదర్ పేరుతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన గురువులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు.బాల్యంలో తాము చదువుకున్న పాఠశాలలో తీపి గుర్తులను గుర్తుచేసుకున్నారు.అప్పటి బాల్య స్నేహితులు తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఎక్కడెక్కడో స్థిరపడిన పలువురు పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతగానో



ఆనందాన్ని ఇచ్చిందని తమ ఉపన్యాసాలలో పేర్కొన్నారు. ఈ సందర్భం పాఠశాలలో మౌలిక సదుపాయాలకు తమ వంతు కృషిగా ఆర్థిక సహాయం అందజేస్తామని పలువురు పూర్వ విద్యార్థులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మిత్రులందరు చిన్ననాటి తీపి గుర్తులు కలిసి పంచుకున్నారు.ఈ సమ్మేళనాలలో,పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకుని,తమ అనుభవాలను పంచుకుంటారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు మహేందర్,కొండారెడ్డి, పర్సపూర్ రాము,ఖాజీపూర్ సీ.గోవిందు, బాలకృష్ణ, రవికుమార్, కృష్ణచారి,ఎండీ.నిసార్,లలిత,నాగమణి, అరుణ,భీమమ్మ,రాధ, వెంకటలక్ష్మి,పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**వనపర్తి టౌన్, మే 04 (ప్రజా జ్యోతి):** గోపాలపేట మండలంలో మే, 5 నుండి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ( 9) గ్రామాల్లో రెండు రెవెన్యూ బృందాలు షెడ్యూల్ వారిగా గ్రామాలను సందర్శించి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు భూ సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తారు. అక్కడికక్కడే పరిష్కారం అయ్యే సమస్యలను అక్కడే పరిష్కరించి మిగిలిన సమస్యలను మే 13 నుండి 20 లోపు పరిష్కరిస్తారని తెలియజేశారు.

**గ్రామాల్లో ఉండే భూ సమస్యలు**

1. నా పాసుబుక్ లో సర్వే నెంబర్ ఎక్కలేదు (1%ఖ%.కొత్త రికార్డులలో ఎక్కలేదు (మిస్సింగ్), 1%ఐ%. సర్వే నెంబర్ ఎక్కింది కానీ నా పేరు మీద రాలేదు,

%×ఏ%. సర్వే నెంబర్ ఉంది పేరు ఉంది కానీ సంతకం కాలేదు (%ణూ% పెండింగ్)) 2. నా పాసుబుక్ లో ఉన్న సర్వే నెంబర్లలో సవరణ (2%ఖ%.విస్తీర్ణం, 2%ఐ%.భూమి వివరణ సంక్రమించిన విధానం/భూమి స్వభావం, 2%ఏ%.పట్టాదారు వివరాలు (పేరు, తండ్రి పేరు.కులం,లింగం %వీఏ.,)) %3. నిషేధిత జాబితాలో ఉంది (తొలగించడానికి, చేర్చడానికి ) 4. పట్టా హక్కుల గురించి మరియు ఇతరములు (4%ఖ%. అసైన్మెంట్. 4%ఛ్ల%.ఓఆర్సీ రాలేదు.4%ఏ%.38-ఇ రాలేదు 4%ఎ%.వారసత్వము.4%వ%.భూసేకరణ సమస్యలు.41. ఇతరములు) గ్రామ ప్రజలకు భూ సమస్యలకు సంబంధించిన నమూనా దరఖాస్తులు ముందుగానే పంపిణీ చేస్తారని, దరఖాస్తులు సరిగ్గా పూరించి రెవెన్యూ సదస్సుకు వచ్చే అధికారులకు అందజేయాలని తెలియజేశారు.





# ఘనంగా సిఐ నాగరాజు పుట్టినరోజు వేడుకలు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి ఐ పల్సా నాగరాజు గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించినారు అనంతరం కట్ చేసి సన్మాన కార్యక్రమాలు నిర్వహించినారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంఘం అధ్యక్షులు బొంగు రఘు గౌడ్ ఈ సందర్భంగా సిఐ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు పొందాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంతో బీజేపీ రాష్ట్ర నాయకులు కుంటూరు వెంకటేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి అనంతల వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు నేలపట్ల యాదగిరి గౌడ్, రాష్ట్ర సంగం అధ్యక్షులు అంబాల మల్లేష్ గౌడ్ బీజేపీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్, పల్లే గణేష్ గౌడ్, బోడ వెంకటరమణ గౌడ్ సంపత గౌడ్, బీజేపీ నాయకులు ఎల్లారెడ్డి, నవనీత్ గురు కార్యక్రమంలో పాల్గొన్నారు

## రేణుక ఎల్లమ్మ దేవతమూర్తుల విగ్రహాల ఊరేగింపు.. . గౌడ సంఘం ఆధ్వర్యంలో

**కల్హేర్. 4. మే టప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండల కేంద్రంలో కొనసాగిన రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాల్లో భాగంగా గ్రామస్థులు దేవత మూర్తులతో పెద్ద ఎత్తున ఊ రేగింపు, భక్తి భావంతో భక్తులు భజన కీర్తనలు ఆటపాటలతో స్త్రీల కోలాటాలతో యువకుల కేరింతలు పరుషరాముని అగ్రహవేశం. పలు రకములైన రంగురంగుల వేషాధారలతో శోభయాత్ర నిర్వహించారు.



మహోత్సవాల వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఊరేగింపులో భాజా భజంత్రీల మధ్య నృత్యాలు చేస్తూ ఆలయం వరకు వెళ్లారు. దీన్నే సాంప్రదాయ లందకు వెళ్లే కార్యక్రమంగా పిలుస్తారని గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు. అందరినీ చల్లగా దీవించు తల్లి అందరూ సుఖ సంతోషాలతో దీవించు తల్లి మంచి పాడి పంటలతో ఉండేటట్లు చూడు రేణుకమ్మ తల్లి అని భక్తులు వేడు వేడుకుంటున్నారు

## ప్రైవేట్ విద్య దోపిడిని అరికట్టాలి

**చేవెళ్ల మే 04(ప్రజా జ్యోతి):** కార్పొరేట్ ప్రైవేట్ విద్య సంస్థల దోపిడిని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్షుడు ఎండి.సమీర్ అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేవెళ్లలో ప్రైవేట్ ఫీజుల దందా జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. విద్యాశాఖ అధికారులు పూర్తిగా ప్రైవేటు విద్యా సంస్థలకు అమ్ముడుపోయారని అందులో భాగంగానే వచ్చే విద్య సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు చేర్చుకుంటున్నారని తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి ఫీజు వసూలు చేస్తున్నారన్నారు. అలాంటి విద్యా సంస్థలపై విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# భావితరాలకు భగీరథుడు ఆదర్శమూర్తి. ఆదర్శప్రాయుడు

పట్టుదలకు పరిశ్రమకు ప్రతిరూపమైన భగీరదుడు తరతరాల భావితరాలకు, ప్రత్యేకంగా ఆధునిక యుగానికి ఆదర్శప్రాయుడని సాగర సంఘసగరసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి అంజయ్య సాగర అన్నారు.ఆదివారం సా గరుల(ఉప్పర) కులదైవం భగీరథ మహార్షి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శివుని ప్రత్యక్షం కోసం ఘోర తపస్సు ఆచరించి ఆయన మెప్పును సంపాదించి,గంగను దివి నుండి భూమిపైకి తీసుకువచ్చింది భగీరథుడెనన్నారు.ఆ మహనీయుని స్మరించడం పూజించడంచడం ఎంతో అవసరమని అని ఆయన కొనియాడారు.ప్రస్తుతం సగర కులస్తులు అన్నిరంగాల్లో వెనుకబాటుకు గురయ్యారన్నారు. అందువల్ల సగర కులస్తులను ప్రభుత్వం బీసీ.డీ నుండి బీసీ.ఏ లోకి చేర్చాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. సగరులు రాజకీయంగా,ఆర్థికంగా, అన్నిరంగాల్లో రాణించాలన్నారు.హక్కులను సాధించుకోవాలన్నారు.కార్యక్రమంలో సగర సంఘం తాలూకా



అధ్యక్షులు నారాయణ,నాగల్గిద్ద మండల అధ్యక్షులు పండరీ సగర, తాలూకా యువజన అధ్యక్షుడు బాలరాజ్,మానిక్ ప్రభు, పండరీ, విఠల్, గోపాల్ సగర సాయిలు,రామ్, లక్మాన్, సాయిలు, నర్సింలు,విష్ణు,గోపాల్,నరేష్,ర్యాకల్ నర్సింలు ఉన్నారు.

# పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలి

**సిపిఐ రామకృష్ణ, కే చందు యాదవ్**

శేరిలింగంపల్లి,మే 04 (ప్రజాజ్యోతి): స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ. పేదవాడు సొంత ఇంటి కోసం ఉద్యమాలు చేసే దుస్థితి మన రాష్ట్రంలో ఉన్నది అని సిపిఐ రామకృష్ణ అన్నారు.సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గం శ్రీ రామ్ నగర్ శాఖ 5వ మహాసభ. ఎస్ కొండలయ్య అధ్యక్షతన. ఆదివారం ఉదయం 11 గంటలకు. సిపిఐ మండల కార్యాలయం ఇజ్జత్ నగర్ లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి టి రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పేదలకు ఇప్పటికీ ఇల్లు లేక ఉద్యమాలకు సిద్ధమవుతున్నారు. ఏ ప్రభుత్వాలు పరిపాలన చేసిన. ఏమి మారెను పేదవాని బ్రతుకులు శ్రీ రామ్ నగర్ లో మౌలిక వసతులు




కల్పించాలని శ్రీరామ్నగర్ కాలనీలో కిరాయికి ఉన్నటువంటి. వలస కార్మికులకు సొంటింటి కలను నెరవేర్చాలని లేనిపక్షంలో. గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.... ఈ కార్యక్రమంలో. సిపిఐ జిల్లా సమితి సభ్యులు కే చందు యాదవ్, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి కే వెంకట స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు కె సుధాకర్, బి నారాయణ,రఘు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆటవిడుపుకు, పెద్దల మానసిక ప్రశాంతతకు పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయి : ఎమ్మెల్యే , ఎంపీ

**కుత్బుల్లాపూర్ మే 4(ప్రజా జ్యోతి) :** 125 - గాజుల రామారం డివిజన్ మహాదేవపురంలో 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మహదేవపురం పార్కును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... పిల్లల ఆటవిడుపుకు, పెద్దలకు మానసిక ప్రశాంతతకు చేకూర్చడంలో పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని, పార్కులను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, ఆంజనేయులు, రాములు గౌడ్, వహీద్, దూలప్ప, బోయిని మహేష్, శివ నాయక్, ప్రసాద్, మహదేవపురం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ బాబు, ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, రంగా రావు, కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రామచంద్ర రెడ్డి, ప్రవీణ్ కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన: కేపీ వివేకానందగౌడ్

**కుత్బుల్లాపూర్ మే 4(ప్రజా జ్యోతి):** సుభాష్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ తన జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి వివేకానంద తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి, ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రజాక్షేత్రంలో పదవులు పొందాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని గౌరవ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ఆశీర్వదిస్తూ, గుబ్బల లక్ష్మీనారాయణ తో కేక్ కట్ చేయించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద గుబ్బల లక్ష్మీనారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి ఎస్సార్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరి వెంకట శేషయ్య, బొలిశెట్టి దుర్గారావు, కాలనీ వైస్ ప్రెసిడెంట్ హరిబాబు యాదవ్, కాలనీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పూర్ణచంద్రగుప్త, నాయకులు సాయిరాం రెడ్డి, అలీ భాయ్, కిషోర్, ఎస్ వి జి నాయుడు, కాకి వెంకట రమణమూర్తి, వల్లూరీ ప్రసాద్, మురళి, వెంకటేష్ కుడిపూడి, శ్రీనివాసులు, నారాయణ, శివప్రసాద్, కిషోర

## మొయినాబాద్ లో నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**మొయినాబాద్ మే 04( ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో చేవెళ్ల ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రియతమ నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. జన గణనతో పాటు కులగణనకు ఆమోదం తెలిపినందుకు మోడీకి మన తెలంగాణ ప్రజల తరుపున ధన్యవాదలు తెలిపారు. . ఈ కార్యక్రమం లో ఓబీసీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మాట్లాడుతు సమాజంలోని అన్ని వర్గాల వాస్తవ స్థితిని అర్థం చేసుకోవాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఓబీసీలకు జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. కుల గణన ఆధారంగా విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో ఓబీసీలకు మరిన్ని అవకాశాలు లభించేందుకు ఇది దోహదం చేస్తుంది అని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాలన్నదే భారతీయ జనతా పార్టీ ధ్యేయం. ఈ గణన దేశాన్ని విభజించేందుకు కాదు %-% సమగ్ర అభివృద్ధికి భద్రమైన పునాది వేసేందుకు అవసరం. ఇది రాజకీయ లబ్ది కోసం కాదు %-% పాలనా పారదర్శకతను సాధించేందుకు తీసుకున్న నిర్ణయం అని వివరణ ఇచ్చారు. వారితో పాటుగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం మరియు సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ తోక అంజన్ కుమార్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ ప్రభాకర్ రెడ్డి, ఓబీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మోరానరసింహా రెడ్డి, మాధాపురం శ్రీకాంత్ బిజెపి మండల్ అధ్యక్షులు, అశోక్ యాదవ్, రాష్ట్ర, జిల్లా, మండల్ మరియు గ్రామ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు సంక్షేమానికి కృషి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి :** ప్రస్తుత సమాజంలో కుల సంఘాల పాత్ర గణనీయంగా పెరిగిందని.. నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి పక్షపాతం లేకుండా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన.. పటాన్ చెరు పట్టణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పటాన్ చెరు పట్టణంలో మెజార్టీ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు సొంత నిధులను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్ తరాల వారికి అండగా నిలుస్తామని తెలిపారు. కులం అంటేనే బలమని.. వారి వారి కులాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. మున్నూరు కాపు సంఘం



ఆధ్వర్యంలో ఆడపిల్ల పెళ్లిళ్లకు.. మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి కులంలోనూ వర్గాలు సహజమని.. అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, ఆదర్శ్ రెడ్డి, నర్రా బిక్షపతి, సంఘం నూతన అధ్యక్షులు బోజయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ కి ఆయువుపట్టు..

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి :** ఐకార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి ఆయువుపట్టని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని ఒక ప్రైవేట్ హోటల్లో జిల్లా డీసీసీ ప్రెసిడెంట్, టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా అబ్జర్వర్లు పరిగి ఎమ్మెల్యే రామమోహన్ రెడ్డి, దయాకర్, మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ చంద్రశేఖర్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, నర్సాపూర్ ఇంచార్జ్ రాజిరెడ్డి గార్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ సంక్షేమ పథకాల అమలు చేస్తుందని తెలిపారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలను సైతం పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. తెలంగాణలో చేపట్టిన బీసీ కులగణన ను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. బీసీ రిజర్వేషన్లతో పాటు ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేపట్టిన విషయాన్ని వారు గుర్తు చేశారు. దానికి తోడు ఎన్నికల ముందు



ఇచ్చిన 6 గ్యారంటీలలో అనేక హామీలను ఇప్పటికే అమలు చేస్తున్నామని వివరించారు. ఈ విషయాలన్నీ క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి పార్టీ గుర్తించి పెద్దపీట వేస్తుందని వారు భరోసా ఇచ్చారు. త్వరలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు చేపట్టనున్న పార్టీ పదవులు భర్తీ లో కష్టపడ్డ కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు,రానున్న స్థానిక ఎన్నికలలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉజ్వల్ రెడ్డి, కాట సుధా గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల,గ్రామ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కె ఎల్ హెచ్ యూనివర్సిటీలో ఘనంగా ప్లేస్ సక్సెస్ మీట్

**మొయినాబాద్ మే 04 (ప్రజా జ్యోతి):** మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు సంపూర్ణంగా అవగాహన చేసుకుంటే అత్యుతమ ఉద్యోగాలతో పాటు ఎటువంటి ఆందోళన లేకుండా కెరీర్ను పూర్తి చేసుకోవచ్చునని జేపీ మోర్గన్ కంపనీ ఉపాధ్యక్షులు మారియో దేవిడ్ పేర్కొన్నారు. నగర శివారు మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ రెవెన్యూలోని కేఎల్హెచ్ యూనివర్సిటీలో శనివారం రాత్రి ప్లేస్మెంట్స్ సక్సెస్ మీట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేట్ కంపనీలకు చెందిన ప్రతినిధుల చేతుల మీదుగా విద్యార్థులు మెడల్స్, ప్రశంస పత్రాలను అందుకున్నారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిలో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని వాటిపై నిరంతరం పరిశోధనలు జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా కార్పొరేట్ కంపనీలు తమ పరిధిని విస్తరిస్తున్నాయని, సృజనాత్మక నైపుణ్యం ఉన్న యువతకు ఖచ్చితంగా ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేట్ కంపనీ ప్రతినిధులు మాట్లాడుతూ భవిష్యత్తు కోసం ఇంజనీరింగ్ విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదని ప్రణాళిక ప్రకారం కొనసాగించే విద్యార్థులు ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సారధివర్మ మాట్లాడుతూ ఈ ఏడాది రూ. 75 లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీతో తమ విద్యార్థులు ప్లేస్మెంట్ సాధించడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. రూ. 20 లక్షల నుంచి రూ.50 లక్షల రూపాయల లోపు వార్షిక ప్యాకేజీతో సూపర్ డ్రీమ్, డ్రీమ్ కంపనీలలో తమ విద్యార్థులు ప్లేస్మెంట్ అయ్యారని అన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ల రామకృష్ణ, అధ్యాపక బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.






## కే కే కృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు

**షాబాద్ మే 4(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కే కే కృష్ణ జన్మదినం సందర్భంగా శంషాబాద్ తన నివాసంలో మర్యాద్దపూర్వకంగా కలిసి కేక్ కట్ చేపించి షాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు కృష్ణా రెడ్డి,బాబార్ ఖాన్,పురుషోత్తం రెడ్డి,జితేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి,శేఖర్ గౌడ్,గోవర్ధన్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి,అక్రం,పిర్జాపూర్ నర్సింలు పాల్గొన్నారుద

## మాజీ ఎంపీటీసీ కే కే కృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు

**షాబాద్ మే4(ప్రజా జ్యోతి):** మాజీ ఎంపీటీసీ కే కే కృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు ఎల్లపుడు ఆ భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతోసుఖసంతోషాతో వుండాలి,కే కే కృష్ణ జన్మదినం సందర్భంగా శంషాబాద్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేపించి షాలువా కప్పి సన్మాణించిన జెర్నలిస్ట్ గిరిబాబు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన MLC నవీన్ రెడ్డి, పట్నం అవినాష్ రెడ్డి,



**షాబాద్ మే5(ప్రజా జ్యోతి) :** షాబాద్ మండలంలోని చర్లగూడ మాజీ ఎంపిటిసి కౌకుంట్ల మధుకర్ రెడ్డి సోదరుడు హనుమంత్ రెడ్డి వివాహం శంషాబాద్ మండలంలోని ఓ కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా MLC నవీన్ రెడ్డి,షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మెట్టు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా వై.అశోక్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 04 (ప్రజా జ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా వై.అశోక్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. సైబర్ క్రైమ్ పిఎస్ నుండి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఉత్తర్వుల మేరకు బదిలీపై అబ్దుల్లాపూర్ మెట్టుకు వచ్చారు.కాగా ఇక్కడ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించిన బి.అంజిరెడ్డి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కు బదిలీ కావడం జరిగింది.

## దేవుని ఎర్రవల్లిలో ఘనంగా మల్లన్న బోనాలు

**చేవెళ్ల మే 04(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డులో మల్లన్న (బీరప్ప) బోనాల ఉత్సవాలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాలలో భాగంగా గ్రామానికి చెందిన మహిళలు గ్రామస్తులు బోనాలతో ఊరేగింపుగా వచ్చి స్వామివారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల శోభాయాత్రలో పోత రాజుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి బిజెపి యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి సామ మాణిక్య రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అల్జీమర్స్ వ్యాధిపై అవగాహనే లక్ష్యంగా 16న సంధ్య, తుమ్ కహాన్ హెూ' నాటక ప్రదర్శన

**శేరిలింగంపల్లి,మే 04 (ప్రజాజ్యోతి):** సామాజిక చైతన్యం కలిగించే నాటకాలకు రోడ్‌వేజ్ థియేటర్ ఎంతో ప్రసిద్ధి చెందినది.ఈ సంస్థ అల్జీమర్స్ వ్యాధిపై అవగాహనే లక్ష్యంగా ఈనెల 16వ తేదీన హైటెక్ సిటీలో గల టీ-హివ్ ఈగాలేరియా మాల్ లో 'సంధ్య, తుమ్ కహాన్ హెూ' నాటకాన్ని ప్రదర్శించనుంది. ఈ నాటకానికి రచన, దర్శకత్వం కెప్టెన్ ఎస్ఎన్ అహ్మద్ వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నాటకం ప్రతి ఒక్కరిని ఆలోచింప చేయనుందన్నారు.ఈ నాటకం ప్రథమ ప్రదర్శన అనంతరం సైనిక వెటరన్స్,సీనియర్ సిటిజన్ టౌన్‌షిప్స్ వంటి వేదికలపై కూడా ఉంటుందన్నారు.వృద్ధాప్యంలో మతిమరుపు ఒక సహజమైన విషయంగా మన దేశంలో చాలా మందిలో ఉందన్నారు.ఇదే కారణంతో అల్జీమర్ ప్రారంభ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తున్నా మన్నారు. దీంతో అనేక మంది వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అపోహలతో ఆత్మస్థైర్యం కోల్పోతున్నారన్నారు. కుటుంబాలకు భారం అవుతున్నారన్నారు. సైన్యంలో తన సహచరులు అల్జీమర్ వ్యాధితో పోరాడుతున్న దృశ్యాలను దగ్గరగా చూశానన్నారు.రియల్ లైఫ్ అనుభవాల నుంచి ప్రేరణ పొందిన ఈ



నాటకం హాస్యాన్ని, ఉద్వేగాన్ని సమపాళ్లలో కలిపి ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చెప్పారు.అద్భుతమైన కథనంతో ఉన్న ఈ నాటకం అల్జీమర్ బాధితులకే కాకుండా,ఆయా కుటుంబాల మౌన వేదనపై దృష్టిని కేంద్రీకరిస్తుందని తెలిపారు. ఇది దయాగుణం, అవగాహన, సామాజిక చర్చకు వేదికగా మారుతుందన్నారు. అల్జీమర్ బాధితుల అసహాయతను గుర్తించాలన్న సందేశంతో మనమందరం సానుభూతితో ముందుకు రావాల్సిన అవసరాన్ని ఈ నాటకం నొక్కి చెబుతుందన్నారు.రోడ్‌వేజ్ థియేటర్ గ్రూప్ ముఖ్యమైన సామాజిక అంశాలపై చర్చలకు వేదికగా మార్చుడంలో ఎంతో పేరు పొందిందన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి చంద్రమౌళీశ్వర స్వామి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 04 (ప్రజా జ్యోతి) :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేణుగోపాల స్వామి చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో 19వ వార్షికోత్సవ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ సమ్ రెడ్డి యాదిరెడ్డి, కోశాధికారి కొంతం శేఖర్ రెడ్డి,ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి విచ్చేసి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మల్ రెడ్డి రంగారెడ్డి కి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కళ్యాణ మహోత్సవ వేడుకలకు భారీ సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు జన సంద్రాన్ని తలపించాయి.ఈ సందర్భంగా వార్షికోత్సవ కళ్యాణ బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణ బ్రహ్మోత్సవ వేడుకలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాటు చేశారు.



ఆదివారం రాత్రి భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గత 19 సంవత్సరాలుగా కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, ప్రతి సంవత్సరం ఆలయానికి విచ్చేసే భక్తుల సంఖ్య రెట్టింపు అవుతుందన్నారు. ఇక్కడ ఆలయానికి విచ్చేసి స్వామి వారిని మనసులో ఉన్న కోరికలను విన్నవించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పల్సా.నాగరాజు గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సీనియర్ జర్నలిస్ట్,ప్రజా జ్యోతి రిపోర్టర్ దార్ల.శ్రీనివాస్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల ఫిర్యాదులను అందుకొని వారి సమస్యలను సావధానంగా అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయడంలో ముందు వరుసలో ఉంటారని దార్ల.శ్రీనివాస్ అన్నారు.ఏ ఫిర్యాదు అందిన తక్షణమే స్పందించి ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉంటూ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. యువ పోలీస్ అధికారిగా ప్రజలకు ఆయన మరిన్ని సేవలు అందిస్తూ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా సాగర భగీరథ మహర్షి జయంతి వేడుకలు

**మొయినాబాద్, మే04:(ప్రజా జ్యోతి ):** సగర భగీరథ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం మొయినాబాద్.మున్సిపాలిటి కేంద్రంలో సగర సంఘం రాష్ట్ర నాయకులు చింతల యాదయ్యసాగర్,పెద్దమంగళారం సగర సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు సాంబయ్యసాగర్ ఆద్వర్యంలో పెద్దమంగళారం గ్రామం నుంచి మున్సిపాలిటి కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. భగీరథ మహర్షి చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం హైదరాబాదు లోని రవీంద్రభారతిలో నిర్వహించిన సగర భగీరథ మహర్షి జయంతి వేడుకలకు బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా సగర సంఘం రాష్ట్ర నాయకులు చింతల యాదయ్యసాగర్ మాట్లాడుతూ భగీరథుడు తపస్సు చేసి దివి నుంచి భూవికి గంగను దింపిన గొప్ప మహర్షి అని అన్నారు. ఏదైనా సాధించాలనే పట్టుదల, కృషి అందరికి భగీరథుడు ఆదర్శం అని చెప్పారు.గంగనేఉ భువికి తీసుకొచ్చిన మహర్షిని స్మరించడం, పూజించడం అందరి కర్తవ్యం అని అన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ దంపతులు చీరల పంపిణీ

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 04 (ప్రజా జ్యోతి):** తెల్లవారక ముందే విధులకు హాజరై వీధులను శుభ్రం చేసి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని,కుటుంబ బాధ్యతలను సైతం పక్కనపెట్టి కాలనీవాసులే తమ కుటుంబంగా భావించి వారు పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారని టిపిసి సి రాష్ట్ర కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ అన్నారు. ఆదివారం తుర్కయంజాల్ ప్రిన్సిపాలిటీ కార్యాలయం ముందు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్ దంపతుల కుమారుడి వివాహం ఈనెల 23న జరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి తో కలిసి కొత్త కురుమ మంగమ్మ శివ కుమార్ దంపతులు తుర్కయంజాల్, ఇంజాపూర్, కోహెడ, తొర్రూర్, బ్రాహ్మణపల్లి, మునగనూరు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మహానుభావుడు అన్నారు. నేడు భారత ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నారంటే ఆయన రచించిన రాజ్యాంగం పుణ్యమే అన్నారు. అనంతరం కొత్త కురుమ దంపతులు మాట్లాడుతూ తిరుపతి దర్శనం అంటే కేవలం ధనవంతులు మాత్రమే వెళ్లి దర్శించుకునే దేవాలయం అని అనుకునేవారని పేదవారికి కూడా దైవ దర్శనం కలిగించాలని తాను గతంలో ఏసీ బస్సుల్లో నిరుపేదలను ఉచితంగా తిరుపతి దర్శనానికి తీసుకువెళ్లి దర్శనం చేయించామన్నారు. తమ పుత్రుడు పెళ్లి సందర్భంగా మాత్రమే చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని ఇందులో మరో ఉద్దేశం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, రాష్ట్ర సేవాదాల నాయకులు మంకాల దాస్, తెలంగాణ స్టేట్ సెక్రటరీ కొత్త కుర్మ యశ్వంత్, మాజీ కౌన్సిలర్ ధనరాజ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం దక్షిణ తెలంగాణ కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శ్యామల, మాజీ జెడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్, రాజశేఖర్, రవికుమార్, గుద్ల అర్జున్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కే కే కృష్ణ కి జన్మదిన శుభాకాంక్షలు

**షాద్నగర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పిట్ట రజితవెంకటయ్య**

**షాబాద్ మే5(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ యువ నాయకుడు కే కే కృష్ణ జన్మదినం సందర్భంగా శంషాబాద్ తన నివాసంలో మర్యాద్దపూర్వకంగా కలిసి కేక్ కట్ చేపించి షాలువా కప్పి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షాద్నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పిట్టరజితవెంకటయ్య

## జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం.

**పాల్గొన రాష్ట్ర వైద్యరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్**



**కల్హేర్. 4.మే. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని రెడ్డిస్ ఇన్ హోటల్ లో ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజ్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా ఈఈజ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీజీక్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయాల్లో కార్యకర్తలే నాయకులకు బలం, బలహీనత అని, వారి కృషిపైనే నాయకుల గెలుపోటములు ఆధారపడి ఉంటాయని రాజకీయాల్లో కార్యకర్తలే నాయకులకు బలం. కార్యకర్తల కృషిపైనే నాయకుల గెలుపోటములు ఆధారపడి ఉంటాయి. కార్యకర్తలకు కచ్చితంగా అండగా ఉంటాం. వారిని కాపాడుకుంటాం. పదవులు వచ్చాయని నాయకులెవరూ అహంకారంతో వ్యవహరించొద్దు. అహంకారంతో పార్టీకి నష్టం జరుగుతుంది. రాజకీయాల్లో గ్రూపులు, వర్గాలు సహజం. నాయకులు అందర్నీ కలుపుకుని ముందుకుపోవాలి. ఐకమత్యంగా ఉండి పార్టీని కాపాడుకుంటేనే, ప్రజలకు మంచి చేయగలం. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులదే. కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ, వారి నుంచి క్షేత్రస్థాయి పరిస్థితుల గురించి ఫీడ్ బ్యాక్ తీసుకుంటూ ముందుకెళ్లాలి. ప్రభుత్వానికి, పార్టీకి మధ్య సమన్వయ కర్తలుగా నాయకులు వ్యవహరిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలి. ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి. వాస్తవాలు ఏంటో ప్రజలకు తెలియజేయాలి. దశాబ్దాలుగా పెండింగ్ ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశాన్ని సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన 6 నెలల్లో పరిష్కరించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, ప్రభుత్వానిది. పార్టీ జాతీయ నాయకులు, పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి ఆదేశాలతో, సీఎం రేవంత్‌రెడ్డి గారి మార్గనిర్దేశనంలో రాష్ట్రంలో కులగణన చేపట్టి, బీసీల రిజర్వేషన్లు పెంచేందుకు చర్యలు తీసుకున్నాం. రైతులు, ప్రజలను ఇబ్బంది పెట్టిన ధరణి స్థానంలో, భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం. రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. 200 యూనిట్ల వరకూ ఉచితంగా కరెంట్ అందజేస్తున్నాం. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. రైతులకు రూ.2 లక్షల వరకూ రుణాలు మాఫీ చేసినం. యువతకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం స్కీమ్ తీసుకొచ్చాం. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక పాలసీని రూపొందిస్తున్నాం. విద్య, వైద్యానికి ప్రాధాన్యతను ఇస్తూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాం. వైద్య రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి, రాష్ట్ర నలుమూలలా వైద్య సేవలను విస్తరిస్తున్నాం. రోడ్డు ప్రమాదాలు, ఇతర ఎమర్జన్సీల్లో ప్రజల ప్రాణాలు కాపాడుకునేలా రాష్ట్రం నలుమూలలా ట్రామాకేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ప్రపంచం నలుమూలల్లో ఉన్న కంపెనీలు హైదరాబాద్ వైపు చూసేలా ఫోర్త్ సిటీ నిర్మిస్తున్నాం. ఇవన్నీ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలదే. కార్యకర్తలను ఆదుకోవాల్సిన బాధ్యత, అండగా ఉండాల్సిన బాధ్యత. మాపై విశ్వాసం ఉంచి మాపై నమ్మకం ఉంచి అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులకు చేదోడు వాదోడుగా అండగా ఉంటామని తెలియజేశారు

## వాసవి మాత గోపూజ కార్యక్రమంలో పాల్గొన్న బేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి, మే 04 (ప్రజాజ్యోతి):** ఆర్యవైశ్య సంఘం మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ మాశెట్టి ప్రభాకర్ గుప్తా ఆధ్వర్యంలో వాసవి మాత పూజ మరియు గోపూజ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ రంగారెడ్డి జిల్లా పటాన్చెరువు ఆర్ సి పురం అమీన్పూర్ బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి యొక్క గోశాల వద్ద రామకృష్ణ నగర్ ఆర్యవైశ్య సంఘం ప్రభాకర్ గుప్త మరియు రామకృష్ణ నగర్ కాలనీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గోపూజ గరుకు స్థంభం ప్రతిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం గోవులకు మేత సరఫరా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. ఆదివారం బీరంగూడ శివాలయం గోశాల వద్ద ఆర్యవైశ్య సంఘం రామకృష్ణ నగర్ అధ్యక్షులు దూదిపర్తి నాగమల్లేశ్వరరావు వైశ్య సంఘం జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ప్రభాకర్ గుప్తా ఆధ్వర్యంలో గోవు పూజ కార్యక్రమం గొప్పగా జరిపించడం జరిగింది. గో పూజ గరుకు స్తంభం ప్రతిష్ట కార్యక్రమానికిలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆర్గనైజ్ సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ఘనంగా గోమాత పూజ చేసి గురుక స్తంభం ప్రతిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమ గోపూజ చేయడం జరిగింది. ప్రభాకర్ గారిని బేరీ రామచంద్ర యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ముఖ్య విషయం ప్రభాకర్ గుప్తా గారు గోశాలకు డీసీఎం నిండుగా రూ.15000 పశుగ్రాసం పచ్చి గడ్డి గోవులకు సేతగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్కె నగర్ కాలనీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు మరియు ప్రభాకర్ గుప్తా గారు బేరీ రామచంద్ర యాదవ్ గారికి ఆహ్వానం పలుకుతూ స్వాగతం చెప్పి పూజలో పాల్గొన్నందుకు రామ్ చందర్ గారికి బృందంలో పాల్గొన్న అందరికి ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. గోమాత పూజ గరుక స్తంభం ప్రతిష్టసందర్భాన్ని పురస్కరించుకొని బేరీ రామచందర్ యాదవ్ మాట్లాడుతూ... మన పెద్దలు తాతల కాలంలో మనుషుల కంటే ఆవులే ఎక్కువగా ఉండేవి నాగలి దున్నటానికి ఎద్దులు పాడి పంటలతో పల్లెలు గ్రామీణ ప్రాంత ప్రజలు జీవనాధారం చేసుకొని బ్రతికే వారు. ట్రాక్టర్లు మరియు మిషనరీస్ వచ్చిన తర్వాత గోవులకు దుక్కి దున్నే ఎద్దులకు నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది దేవాలయాల వద్ద గోశాలలు ఉండడం తప్ప పాడి పరిశ్రమగా జెర్సీ ఆవులు జెర్సీ గేదెలను పెంచడం జరుగుతుంది. కావున భేరి రామచంద్ర యాదవ్ గారు గోశాలలో అయినా గోవులను పెంచాలని మన హిందూ ధర్మం ప్రకారం గోపూజ చేయడం ఎంతో ఆనందకరమైన విషయం ప్రభాకర్ గుప్తా కాలనీ అధ్యక్షులు తీసుకున్న నిర్ణయానికి అభినందించారు. గృహప్రవేశాలకు తప్ప గోవులు పెంచడం ఇష్టపడడం లేదు. ఇకముందు కూడా మంచి పనులు చేయాలని ఇలాంటి పూజలు హిందూ ధర్మాన్ని పరిరక్షణ కోసం ఎన్నో కార్యక్రమాలు చేయాలని ఆశిస్తూ ప్రభాకర్ గుప్తా కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గుప్త తో పాటు ముఖ్యఅతిథి బేరి రామచంద్ర యాదవ్ యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ఉపాధ్యక్షులు పృథ్వీ గుప్తా దీప్తి కార్గిని సెక్రెటరీ మాసిట్టి ప్రభాకర్ గుప్తా ఆయా డిస్టిక్ మహిళా విభాగం సిల్వర్ రేఖ ఆంజనేయ సెక్రెటరీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు బాదం సాయిబాబా వెంకట గురు ప్రసాద్ కె వి గారు కొత్త రాజు రఘురాం నూకల సుబ్రమణ్యం నాగేశ్వరరావు శివ కుర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్య దోపిడిని అరికట్టాలి

**మొయినాబాద్ మే 04 (ప్రజా జ్యోతి ):** ప్రైవేట్ విద్య దోపిడిని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల్ కార్యదర్శి చరణ్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొయినాబాద్ ప్రైవేట్ ఫీజుల దందా జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. విద్యాశాఖ అధికారులు పూర్తిగా ప్రైవేటు విద్యా సంస్థలకు అమ్ముడుపోయారని, అందులో భాగంగానే వచ్చే విద్యాసంవత్సరా నికి ఈ విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం కాకముందే అడ్మిషన్లు చేర్చుకుంటున్నారని తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి ఫీజు వసూలు చేస్తున్నారన్నారు. అలాంటి విద్యా సంస్థలపై విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గుర్తింపు లేని విద్యా సంస్థల, వచ్చే విద్యా సంవత్సరానికి ముందుగానే అడ్మిషన్లు చేసుకుంటున్న విద్యాసంస్థల ముందు ఎస్ఎఫ్ఐ ఆందోళన నిర్వహిస్తుందని హెచ్చరించారు.



# ఘనంగా ప్రపంచ తలసేమియా దినోత్సవం

**హైదరాబాద్, మే 04 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని తలసేమియా అవగాహనలో భాగంగా తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ(టీఎస్ సీఎస్) ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించిన అవగాహన, సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ రఘురామ రెడ్డి హాజరైనట్లు టీస్ సీఎస్ ఉపాధ్యక్షురాలు రత్నావళి కొత్తపల్లి ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తలసేమియాపై అవగాహన, నిర్మూలనకు పార్లమెంట్ లో చర్చించి, సీఎం, ఆరోగ్య మంత్రికి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆమె మాట్లాడుతూ అంకితభావంతో సేవ చేసినందుకు స్వచ్ఛంద రక్తదాన శిబిరంలోని సమన్వయకర్తలను, 15 మంది పిల్లలను ఎక్సలెన్సీ అవార్డులతో సొసైటీ గుర్తించి సత్కరించిందని తెలిపారు. తలసేమియా పిల్లల ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు సరదా ఆటలు నిర్వహించినట్లు తెలిపారు. సహకరించిన ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్(ఖమ్మం), ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ)లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రదీప్, కిరణ్, శివరతన్, రోగులు, వారి కుటుంబాలు, వైద్యులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

# జ్ఞాన సమపార్జనకు స్టడీటూర్లు దోహదం

**-టిటిపిఎ రాష్ట్ర అధ్యక్షుడు కే.నర్సింగరావు**

**హైదరాబాద్, మే 04 (ప్రజా జ్యోతి)** జ్ఞాన సమపార్జనకు స్టడీ టూర్లు ఎంతగానో దోహద పడతాయని తెలంగాణా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్(టిటిపిఎ) రాష్ట్ర అధ్యక్షుడు కే.నర్సింగరావు అన్నారు. ఏప్రిల్ 28 నుంచి మే 3 వరకు శ్రీలంకలో నిర్వహించిన టిటిపిఎ ఇంటర్నేషనల్ స్టడీ టూర్ ఘనంగా ముగిసిందని తెలిపారు. ఈ టూర్లో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. టూర్లో కె.హుస్సేన్ వలి, కెవి.రమణ మూర్తి, బి.దుర్గా ప్రసాద్ రావు, జి.నాగరాజు, ఎస్.రామారావు, ఎ.రమేష్ బాబు, షేక్ అజాజ్, టి.వి.సుబ్బారావు, వై.సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# దివి నుంచి భువికి గంగను రప్పించిన మహర్షి



భగీరథ మహర్షి మహనీయుడు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి) మే 04:** దివి నుంచి భువికి గంగను రప్పించిన మహర్షి భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఆదివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బీసీ సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కఠోర మైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన భగీరథ మహర్షి జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకున్నది సాధిస్తే.. వారిని భగీరథునితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియాడుతారని కలెక్టర్ అన్నారు. భగీరథుడు, కష్టపడి ఏదైనా సాధించగల మనిషి. ఆయనను ఆదర్శంగా తీసుకుని, మనం కూడా కఠోర శ్రమ చేసి లక్ష్యసాధన చేయాలి. ఆయన దీక్ష, సహనం, పట్టుదల మనందరికీ భగీరథుడిని ఆదర్శంగా తీసుకుని, మనం కఠోర శ్రమ చేసి, పట్టుదల కలిగి, మన లక్ష్యాలను సాధిద్దాం అని వివరించారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం, బీసీ సంఘం నాయకులు పోచమ్మల నగేష్, జిల్లా కార్యదర్శి మార్కు నగేష్ సగర, రాష్ట్ర కార్యదర్శి మార్క్ దత్తాత్రి సగర, సంఘ నాయకులు సిద్ధి రాములు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిటకు శాస్త్రవేత్తలు

**చేవెళ్ల మే 04(ప్రజా జ్యోతి):** రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల ముంగిటకు శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమంలో రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ లాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని మే 5 నుంచి జూన్ 13 వరకు ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలలో వస్తున్న నూతన సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తారని వాటిలో యూరియా వాడకం తగ్గించడం, అధిక రసానికి ఎరువుల వల్ల కలిగే నష్టాలు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, విత్తనాలను నిత్యం ముందు చికిత్స చేయడం, సాగునీటి సద్వినియోగం, భూగర్భ జలాల పరిరక్షణ, పంట మార్పిడి, చెట్ల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, జీవసారాన్ని పెంచి నేల ఆరోగ్యాన్ని పునరుద్ధరించడం, వ్యవసాయ ఇన్ పట్ల కొనుగోలుకు చెల్లించిన రసీదులను భద్రపరచుకోవడం జీవ



ఎరువుల వినియోగం, పంట విశేషాలను యాంత్రికరణ ద్వారా నిర్వహించడం లాంటి అంశాలపై వివిధ గ్రామాలలో అవగాహన కల్పిస్తారు అన్నారు. మే అరుణ చనవెల్లి 8న గుల్లపల్లి కుమ్మెర 16 రావులపల్లి కుర్దు 23 ఆలూరు 26 అల్లవాడ 27 గుండాల 30 కౌకుంట్ల జూన్ నెలలో 3వ తేదీన కందవాడ 4 ముడిమ్యాల 6 ఇబ్రహీంపల్లి ఖానాపూర్ 9 ఊరిలో 10 దేవుని ఎర్రవల్లి 16 పామేన చేవెళ్ల గ్రామాలలో వ్యవసాయ పరిశోధన ప్రధాన శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని అవగాహన కల్పిస్తారని ఇట్టి అవగాహన కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ సూచించారు.

# వడగళ్ల వాన బీభత్సం

**తొగుట మే 4 ప్రజా జ్యోతి:** చేతి కందిన పంట కళ్ళముందే వడగండ్ల వాన వర్షం తోపాటు ఈదురు గాలులు రావడంతో తొగుట మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో కోతకు వచ్చిన వరి పంట నేలరాలింది. దీంతో రైతు పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. వరి ధాన్యం కోసిన రైతులు ఐకెపి కేంద్రాలకు తరలించి వారం గడుస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల కొనుగోలు చేపట్టటంలో తీవ్ర జాప్యం జరగడంతో వడగండ్ల వానకు ధాన్యం తడిసి ముద్దయిందని రైతులు కంటనీరు పెట్టుకుంటున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్ళముందే తడిసిపోవడంతో తమ పరిస్థితి ఏమిటని రైతు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి వరి పంట సాగు చేయగా నోట్లోకొచ్చే సమయానికి అకాల వర్షం తీవ్ర నష్టం చేసిందని పలు గ్రామాల రైతులు ఆవేదన చెందుతున్నారు మండలంలోని వెంకట్రావు పేట ఎల్లారెడ్డిపేట పెద్ద మాసంపల్లి జప్తి లింగారెడ్డిపల్లి అన్ని చాలా గ్రామాల్లో ఐకెపి కేంద్రాల్లో పట్టాలు కప్పినప్పటికీ వడగండ్ల వానతోపాటు ఈదురుగాలి రావడంతో పట్టాలు కొట్టుకపోయి వరి ధాన్యం తడిసిపోయిందని రైతులు దిగులు చెందుతున్నారు. వెంట వెంటనే కొనుగోలు చేస్తే తమకు ఈ



పరిస్థితి ఉండేది కాదని రైతులు వాపోతున్నారు. వెంకట్రావుపేటలో గాలివాన మూలంగా పంది స్వామి చెందిన కోళ్ల ఫారం రేకులు లేచిపోయాయి. 10 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని ఆదుకోవాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరారు.తెలిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని. వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంటకు పరిహారం అందించాలని పలు గ్రామాల రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# మద్యం ధరల సవరణకు అనుమతించాలి

**-సిఐఎబిసి డైరెక్టర్ జనరల్ అనంత్ ఎస్.అయ్యర్**

**హైదరాబాద్, మే 04 (ప్రజా జ్యోతి) :** మద్యం సరఫరా ధరల సవరణకు అనుమతించాలని భారతీయ మద్య పానీయాల పరిశ్రమ సంఘం(సిఐఎబిసి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఉత్పత్తి ఖర్చులు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో సాధారణ వార్షిక ధర సమీక్ష విధానం లేకపోవడం ఈ అభ్యర్థనకు కారణమని సంఘం పేర్కొంది. సిఐఎబిసి డైరెక్టర్ జనరల్ అనంత్ ఎస్.అయ్యర్ మాట్లాడుతూ 2023 మే నాటి ధర సవరణ తర్వాత, ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్(ఈఎన్‌ఏ), మాల్ట్ స్పిరిట్, ప్యాకేజింగ్ సామగ్రి, కూలీల ఖర్చు, రవాణా, ఇతర సేవల ధరలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ధరలను సర్దుబాటు చేసేందుకు డబ్ల్యూపిఐ-లింక్డ్ ధర పెంపు ప్రతిపాదనను ప్రభుత్వానికి సమర్పించినట్లు వెల్లడించారు.

## శ్రీ పద్మావతి గోదా సమేత స్వామివారి ఆలయ ప్రతిష్ట మహోత్సవం

**అబ్దుల్లాపూర్ మెట్టు మే04 (ప్రజా జ్యోతి) :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని మునగనూరు గ్రామంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవం ప్రతినిత్యం కన్నుల పండుగగా నిర్వహించడం జరుగుతుందని కమిటీ నిర్వాహకులు పీవీ నరసింహారావు తెలిపారు. నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం మూర్తి కుంభ స్థాపన, చతుస్థానార్చనలు, అరణి మందనం, అగ్ని ప్రతిష్ట, వేద ఇతిహాస, పురాణ స్తోత్ర, దివ్య ప్రబంధ విన్నపములు, ప్రారంభించడం జరిగింది. మూర్తి మంత్ర హోమాలు మనోన్ మనశ్శాంతి హోమము, నిత్య పూర్ణాహుతి షాతుమురై తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు, అనంతరం సాయంత్రం సామూహిక శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్ర సహిత శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, సాయంత్రం 6 గంటల నుండి చతుస్థానార్చనలు, నిత్య హవనములు, పంచగవ్యాధివాసము, నిత్య పూర్ణాహుతి, శాత్తు మొరై, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని పీవీ నరసింహారావు తెలిపారు.



# రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు.. రైతులకు సదస్సులు

**మండల వ్యవసాయ అధికారి రవినాథ్**

**అవగాహన సదస్సులు విజయవంతం చేయాలి**

**నేటి నుంచి జూన్ 9 వరకు అవగాహన సదస్సులు**

**కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దికై రైతుల రిజిస్ట్రేషన్**

**నేటి నుంచి మే 31 వరకు రిజిస్ట్రేషన్ కోసం గడువు**

**యాచారం, మే 04 (ప్రజాజ్యోతి):** అన్నదాతలకు అవగాహన కార్యక్రమంలో రైతులంతా పాల్గొని. అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ ఆదివారం తెలిపారు. రైతుల ముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మే 5 నుంచి జూన్ 9 వరకు. గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఆదివారం పేర్కొన్నారు. ఈ వానాకాలం ప్రారంభంలోనే రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాల అంశాలపై అవగాహన కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో వ్యవసాయంలో చోటు చేసుకుంటున్నా మార్పులకు అనుగుణంగా రైతులకు నూతన సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రైతుల ముంగిట్లోకి శాస్త్రవేత్తలు రైతుల సదస్సుల తేదీలను ఆయన వివరించారు. ఈ నెల 5న గుణగల్, 6న కొత్తపల్లి, 12న మేడిపల్లినక్కర్త, 13న తక్కళ్ళపల్లి తండా, 20న నల్లవెల్లి, 27న నానక్ నగర్, 30న యాచారం, మొగుళ్ళవంపు, జూన్ 3న నందివనపర్తి, 9న మొండిగౌరెల్లి, నజ్దిక్ సింగారం గ్రామాల్లో జరగనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలతో పాటు సంబంధిత వ్యవసాయ అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. రైతులు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ది పొందేందుకై రైతులు తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ క్రమంలో గనుగల్, యాచారం, మేడిపల్లి, మాల్ క్లస్టర్ల పరిధిలోని రైతులంతా ఈ నెల 5 నుంచి మే 31 వరకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ ఉన్న ఫోన్ నెంబర్ వివరాలు వ్యవసాయ విస్తరణ అధికార వద్ద లేదా మీసేవ కేంద్రంలో తప్పకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. నిర్ణీత వ్యవధిలోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.

# అజిత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

**మొయినాబాద్ మే 04 (ప్రజా జ్యోతి):** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము, చదువులమ్మ చెట్టు నీడలో అంటూ మొయినాబాద్ మండల్ అజిత్ నగర్ జడ్పీ హైస్కూల్ లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 50 మంది ఒకే వేదికపైకి చేరుకొని దాదాపు కొన్ని సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్రులు ఒకరికి ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజిత్ నగర్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. సమావేశానికి గుర్తుపెట్టు కోవాల్సిన విషయం. ఎంత సంతోషంగా ఉన్నామా లేదా అని జీవితంలో ఆ ఒక్కటి చాలా చాలా అవసరం. సంతోషంగా మనం ఉండలేకపోతే ఎంత ఆస్తి అంతస్తులు ఉన్న సంతృప్తిగా సంతోషంగా ఉండలేము. ఇటువంటి సమావేశంలో మనము మనస్ఫూర్తిగా అనంతరం పూర్వ విద్యార్థులు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, 25 సంవత్సరాల



తరువాత కలిసిన మిత్రులు అజీజ్ నగర్ ఒక ఫంక్షన్ లో ఉదయం నుంచి రాత్రి వరకు ఉత్సాహంగా ఉల్లాసంగా, సందడిగా గడిపారు. అప్పటి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బండ్ల గూడెం శ్రీధర్, చిరంజీవి, రవి, మల్లేష్, ప్రభాకర్, సుధాకర్, జైపాల్, వినయ్, జహంగీర్, శివరామకృష్ణ, సత్యనారాయణ, బాబు రాజ్, జగదీష్,కవిత,స్వప్న, సుజాత,మంజుల,వనజ, సుమలత,నవీద్, రషీదా, లావణ్య, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కడగండ్లు మిగిల్చిన వడగండ్లు

**రాయపోల్/ దుబ్బాక మే 4 ప్రజా జ్యోతి:** గాలి వానతో కూడిన వడగండ్ల వర్షం రైతులకు కడగండ్లు మిగిల్చిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.. ఈరోజు సాయంత్రం గాలి వాన భీబత్సం తో పాటు వడగండ్ల వర్షం తో నియోజకవర్గం లోని గ్రామాల్లో వరి, మొక్కజొన్న, కూరగాయల, మామిడి తోటలకు తీవ్రంగా నష్టం జరిగిందన్నారు.పలువురికి చెందిన కోళ్ల ఫారం రేకులు, ఇల్లు, రేకుల షెడ్డుల రేకులు లేచి పోయాయాని నిరుపేదలైన వారికి అపార నష్టం వాటిల్లిందాన్నారు..గాలి భీభత్సం, వడగళ్ల వానతో తీవ్రంగా నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం



వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.. సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపాధికన క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఏ మేరకు నష్ట జరిగిందో అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆదేశించారు..వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచిపోయిందని, రైతులు హరిగోస పడుతున్నారని, కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆదేశించారు. అకాల వడగండ్ల వర్షం మూలంగా రైతులకు తీరని నష్టం వాటిల్లిందని, రైతన్నలు అధైర్య పడొద్దని మీకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు..

# ఘనంగా సిఐ నాగరాజు పుట్టినరోజు వేడుకలు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి ఐ పల్సా నాగరాజు గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించినారు అనంతరం కట్ చేసి సన్మాన కార్యక్రమాలు నిర్వహించినారు హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి ఐ నాగరాజు ఎన్నో పదోన్నతులు పొందాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంఘం అధ్యక్షులు బొంగు రఘు గౌడ్ బీజేపీ రాష్ట్ర నాయకులు కుంటూరు వెంకటేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి అనంతల వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు నేలపట్ల యాదగిరి గౌడ్, రాష్ట్ర సంగం అధ్యక్షులు అంబాల మల్లేష్ గౌడ్ బీజేపీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్, పల్లే గణేష్ గౌడ్, బోడ వెంకటరమణ గౌడ్ సంపత గౌడ్, బీజేపీ నాయకులు ఎల్లారెడ్డి, నవనీత్ గురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





# వడగళ్ల వాన బీభత్సం

**రెండు మండలాల్లో రాళ్ల వర్షం**

**ఐకెపి కేంద్రాల్లో తడిసి ముద్దయిన ధాన్యం**

**రాయపోల్.మే 4 ప్రజా జ్యోతి :** చేతి కందిన పంట కళ్ళముందే వడగండ్ల వాన వర్షం తోపాటు ఈదురు గాలులు రావడంతో దౌల్తాబాద్. రాయపోల్ మండల పరిధిలోని అయా గ్రామాల్లో కోతకు వచ్చిన వరి పంట నేలరాలింది. దీంతో రైతు పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. వరి ధాన్యం కోసిన రైతులు ఐకెపి కేంద్రాలకు తరలించి వారం గడుస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల కొనుగోలు చేపట్టడంలో తీవ్ర జాప్యం జరగడంతో వడగండ్ల వానకు ధాన్యం తడిసి ముద్దయిందని రైతులు కంటనీరు పెట్టుకుంటున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్ళముందే తడిసిపోవడంతో తమ పరిస్థితి ఏమిటని రైతు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి వరి పంట సాగు చేయగా నోట్లోకొచ్చే సమయానికి అకాల వర్షం తీవ్ర నష్టం చేసిందని పలు గ్రామాల రైతులు ఆవేదన చెందుతున్నారు. దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ ఐకెపి కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం పూర్తిగా నీళ్లలో నిండిపోయింది. చాలా గ్రామాల్లో ఐకెపి కేంద్రాల్లో పట్టాలు కప్పినప్పటికీ వడగండ్ల వానతోపాటు ఈదురుగాలి రావడంతో పట్టాలు కొట్టుకపోయి వరి ధాన్యం తడిసిపోయిందని రైతులు దిగాలు చెందుతున్నారు. వెంట వెంటనే కొనుగోలు చేస్తే తమకు ఈ పరిస్థితి ఉండేది కాదని రైతులు వాపోతున్నారు. తెలిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని. వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంటకు పరిహారం అందించాలని పలు గ్రామాల రైతులు డిమాండ్ చేస్తున్నారు. పొద్దంతా ఎండ వేడిమికి ధాన్యం ఎండగా అంతలోనే అకాల వర్షం రావడంతో రైతుల ఆశలపై వర్షం నీళ్ళు చల్లింది. జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## నేడు పిల్లుట్ల గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణ

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 04:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలో సోమవారం నాడు బీసీ వీర యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఆవిష్కరణతో పాటు అదే గ్రామంలో ప్రముఖ సంఘ సేవకులు,బీసీ జాతీయ నాయకులు బండారు గంగాధర్ జన్మదిన కార్యక్రమం కూడా ఉండటంతో గంగాధర్ ఆహ్వానం మేరకు రాష్ట్రానికి చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమాలకు హాజరు కానున్నారు. నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ చౌరస్తా నుండి పిల్లుట్ల గ్రామం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించే అవకాశాలు ఉన్నాయి.ఘనంగా జరిగే ఈ కార్యక్రమాలకు రాష్ట్రానికి చెందిన,తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల,ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బుక్కి వెంకటయ్య, మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, రాష్ట్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి రాష్ట్రానికి చెందిన ప్రముఖ కళాకారులు దరువు అంజన్న, ఉస్మానియా యూనివర్సిటీ ప్రముఖ ఉద్యమకారులు డాక్టర్ పృథ్వీరాజ్,జాతీయ ముఖ్య నాయకులు హాజరవుతున్నట్లు ప్రముఖ సంఘ సేవకులు తెలిపారు.

# టీ.జి.ఈ జేఏసీ కార్యాచరణకు ట్రెసా సంపూర్ణ మద్దతు

**మొయినాబాద్ మే 4:(ప్రజా జ్యోతి ):** సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్ లో తెలంగాణ ఉద్యోగ,గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక %డ% పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర స్థాయి ఉద్యోగ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె గౌతమ్ కుమార్ అధ్వర్యంలో ట్రెసా ప్రతినిధి బృందం ఈ సదస్సులో పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయులు, కార్మికులు %డ% పెన్షనర్లు జాయింట్ యాక్షన్ కమిటీలో చర్చించడం జరిగింది. ఈ సదస్సులో ట్రెసా ప్రధాన కార్యదర్శి కె .గౌతమ్ కుమార్ మాట్లాడుతూ తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు బదిలీలు జరగక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని,కామారెడ్డి జిల్లాలో విజయ్ కుమార్ అనే తహశీల్దార్ ఎన్నికల బదిలీ జరగక తీవ్ర ఆందోళనతో చనిపోయారని మరియు నారాయణ పేట్ జిల్లాలో మల్లికార్జున్ రావు అనే తహశీల్దార్ తన ఆవేదన వ్యక్తం చేస్తూ కుటుంబానికి దూరంగా ఉండి వృద్ధాప్యంలో, అనారోగ్యంతో మంచం బారినపడిన కన్న తల్లిని చూసుకోలేక పోతున్నానని,ఇక తనకు ఆత్మహత్యే శరణ్యమని లేఖ రాయడం రెవెన్యూ ఉద్యోగుల్లో కలకలం లేపిందని సభ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యమంత్రి గతంలో జే.ఏ.సి తో జరిగిన సమావేశంలో ఎన్నికల బదిలీలపై స్పష్టమైన హామీ ఇచ్చారని,ఆ హామీని అమలు చేయాల్సిన భాధ్యత జె.ఏ.సి పై ఉందని సభ దృష్టికి తీసుకురావడం జరిగింది.(సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా బదిలీ చేసిన తహశీల్దార్లను,ఎంపీడీఓలను అలాగే డిప్యూటీ తహసీల్దార్లను స్థానిక జిల్లాతో పాటు పూర్వ జిల్లాలకు తిరిగి పంపించాలని ఈ మేరకు తీర్మానం ఆమోదించాలని డిమాండ్ చేయడమైంది. ఖపరీక్షలతో సంబంధం లేకుండా మరియు సీనియారిటీ కోల్పోకుండా ఇతర శాఖలకు కేటాయించిన వీఆర్వోల లను రెవెన్యూ శాఖలోకి తిరిగి తీసుకోవాలని తీర్మానించాలని కోరారు.అలాగే వి.ఆర్.ఏ ల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరడమైనది. ఈ సందర్భంగా జె. ఏ.సి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తూ ఈ క్రింది ముఖ్యమైన తీర్మానాలు




ఆమోదించడం జరిగింది.

1.సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బదిలీలచేసిన తహశీల్దార్లను,ఎం.పి డి.ఓ ల తో సహ 6 శాఖల ఉద్యోగులను తిరిగి పూర్వ స్థానాలకు పంపించాలి.

2. పెండింగ్ లో ఉన్న 5 %ణ:ూ% లను వెంటనే విడుదల చేయాలి.

3. యుద్ధ ప్రాతిపదికన పెండింగ్లో ఉన్న బకాయి బిల్లులను వెంటనే విడుదల చేయాలి.

4. %ూ=జ% కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించి 51 % ఫిట్మెంట్ను వెంటనే అమలు చేయాలి.

5. ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ కార్డులు (%జుూ%) వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేయాలి.

6. జి.వో. 317 ను సమీక్షించి బాధితుల బదిలీల కొరకు సూపర్ న్యూమరీ పోస్టులను కల్పించి వీలైనంత త్వరగా స్థానికత కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులను తిరిగి వారి స్థానిక జిల్లా/ జోనులను కేటాయించాలి.

7. కంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి (సి పి ఎస్ %�డ% యు పి ఎస్) పాత పెన్షన్ పథకాన్ని సక్రమంగా పునరుద్ధరించడం.

## శ్రీ గోపాల కృష్ణ గుడి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం,

**ధారూర్ మే 04(ప్రజా జ్యోతి)** మండలం పరిధిలోని నాగసమందర్ గ్రామంలో ఆదివారం గ్రామ ప్రజలు శ్రీ గోపాల కృష్ణ గుడి నిర్మాణనికి భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పీఠాధిపతి తంగేడిపల్లి శివయోగి అప్పగారు,మండల మాజీ వైస్ ఎంపీపీ వర్ధ మల్లికార్జున్ తో కలసి శంకుస్థాపన చేశారు.పూజ కార్యక్రమం అనంతరం ప్రసాదవితరణ చేపట్టారు. పీఠాధిపతి మాట్లాడుతూ... ప్రజలు దైవాన్ని స్మరించుకుంటూ ధర్మాన్ని కాపాడాలని,ప్రతి ఒక్కరూ దైవభక్తితో అలవచుకోవాలని సూచించారు.ధర్మ రక్షణకై జ్ఞాన బోధన చేసుకుంటూ నూతనంగా గుడి నిర్మాణాలు చేపట్టడం పుణ్యఫలమని భక్తులకు పాలు సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**బషీరాబాద్ మే 3 ప్రజా జ్యోతి:** బషీరాబాద్ మండలం దామర్ చేడ్ గ్రామంలో బషీరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ తండ్రి ఇటీవలే అనారోగ్యంతో మరణించడంతో, ఆదివారం రోజు వారి ఇంటికి వెళ్లి నరేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్. శంకర్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి, గ్రామస్తులు జగదీష్ బాబురావు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కోసం ఉచిత బస్సు -ఒక వరం"

**నారాయణఖేడ్-కంకోల్ రూట్‌పై నూతన ఆర్టీసీ బస్సు ప్రారంభం**

**డా. పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం**



**నారాయణఖేడ్, మే 4:** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. ఆదివారం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండలం బోరంచ గ్రామంలో, నారాయణఖేడ్ నుంచి కంకోల్ వరకు నూతన ఆర్టీసీ బస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణఖేడ్ పట్టణం నుండి బోరంచ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ స్థానికులతో ప్రత్యక్షంగా మమేకమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మూడు నెలల్లో నియోజకవర్గానికి 18 కొత్త ఆర్టీసీ బస్సులను అందించాం. జూన్ నెలలో మరో 10 బస్సులను తీసుకొచ్చేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో చర్చించి హామీ పొందాం. డ్రైవర్ల కొరతను అధిగమిస్తూ 10 మంది కొత్త డ్రైవర్లను నియమించాం. సిబ్బంది నియామక ప్రక్రియను వేగవంతం చేస్తున్నాం. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని ముఖ్యమైన రూట్లలో బస్సు సేవలను విస్తరిస్తున్నాం. బస్సులో ప్రయాణించిన మహిళలతో ఎమ్మెల్యే మాట్లాడగా, ఉచిత బస్సు సేవ వల్ల తాము పొందుతున్న మేలు పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. "పూర్వం బస్సు చార్జీలు భరించలేక ఎన్నో పనులు వదిలిపెట్టాల్సి వచ్చేది. ఇప్పుడు ఆర్థి, అవసరాల్లో ఎక్కడికైనా వెళ్లొచ్చే స్వేచ్ఛ లభించింది" అని ఒక మహిళ పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బోరంచ గ్రామంలోని శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసరాల్లో పరిశుభ్రతను పాటించాలని ఆలయ నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, %ూజూ% చైర్మన్ అశోక్ రెడ్డి, హనుమాంలు, భూమయ్య, అఖిలేష్ రెడ్డి, సంజు రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బోరంచ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## భవాని మాత విగ్రహ ప్రతిష్ట కు 25వేల విరాళం.

**అల్లాదుర్గం మే 04 (ప్రజాజ్యోతి) :** అల్లాదుర్గం.. మండల పరిధిలోని గొల్ల కుంట పంచాయతీ లో భవాని మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆదివారం రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ బిక్షపతి హాజరై ఆలయ అభివృద్ధికి 25వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత మూడు రోజులుగా భవాని మాత సేవలాల్ మహారాజ్ ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేషన్ చైర్మన్ ను తాండవాసులు ఘనంగా స్వాగతం పలికాడు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిల్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు కాశీనాథ్, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింలు, శివరాం రాథోడ్, మోహన్ రథోడ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో పలు శుభకార్య కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ మే 04 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలో ఆదివారం రోజు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పలు శుభకార్య కార్యక్రమంలో నవల్గా గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్ ఇంట్లో జరిగిన శుభకార్యంలో మరియు మైల్వార్ గ్రామంలో బిచ్చిరెడ్డి తమ్ముడు హనుమంత్ రెడ్డి పుత్రుల నూతన వస్త్రాలంకరణ మహోత్సవ శుభకార్యంలో పాల్గొని చిన్నారులను ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్, డైరెక్టర్ సత్యం శ్రీనివాసరెడ్డి, శంకర్ రెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, శ్రీకాంత్ పవన్ ఠాకూర్, నరేష్ చౌన్ , సిద్దు, సాయిలు గౌడ్, ప్రతాప్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వడ్డేసాబ్ అన్న, రాము నాయక్, శ్రీహరి ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం నామినేషన్ దాఖలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 04:** నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలోని శివసాయి గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శివ్వంపేట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రాథోడ్,మండల అధ్యక్ష పదవి తనకు ఇవ్వాలని నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. 2014 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు పార్టీని నమ్ముకుని,పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తనకు మండల పార్టీ అధ్యక్ష పదవి నీ కేటాయించాలని ఆయన అధిష్టాన వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం వేదిక పై రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ ,సాయికుమార్,టిపిసిసి కార్యదర్శి,నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,తదితర ముఖ్య నాయకులు కూడా ఉన్నారు. పార్టీ అధ్యక్ష పదవిని తనకు కేటాయిస్తారని నమ్మకం నాకుంది అని పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రాథోడ్ అన్నారు,



## గోశాలకు పశుగ్రాసం బహుకరించిన గంప సిద్ధిరాములు దంపతులు



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 04:** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గంప సిద్ధిరాములు,సుజాత దంపతులు శివ్వంపేట మండల పరిధిలోని దొంతి గ్రామంలో గల శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం ఆధీనంలో గల గోశాలకు 40 వేల రూపాయల విలువ గల పశుగ్రాసం అయినటువంటి గడ్డిమోపులను,గోశాల నిర్వహణ బాధ్యతలు చూసుకుంటున్న అదే గ్రామానికి చెందిన చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తాకు,గోశాల నిమిత్తం అందజేయడం జరిగింది. గోశాలకు పశుగ్రాసం కొరత ఉందన్న విషయం తెలుసుకున్న గంప సిద్ధిరాములు సుజాత దంపతులు గోశాలకు పశుగ్రాసం అందించడం వారి సేవా సంకల్పానికి నిదర్శనమని పలువురు అభినందిస్తున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త అయిన గంప సిద్ధిరాములు బియ్యం వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని పలువురు వ్యక్తులు అభిప్రాయపడుతున్నారు. వారి కుటుంబానికి గోమాతల ఆశీస్సులు ఉండాలని గోశాల కమిటీ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా గోశాల తరపున చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్త,గంప సిద్ధిరాములు,సుజాత దంపతులను ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రశాంతంగా ముగిసిన నీటి పరీక్షలు



**గద్వాల మే 04 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** జాతీయ స్థాయిలో నిర్వహించే 'నీట్%-%యూజీ-2025' పరీక్ష ఆదివారం జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ బి.యం.సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ నీట్ పరీక్ష నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు.పరీక్ష నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు.నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు.మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు.పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు నమోదు కాలేదని తెలిపారు.జిల్లాలో మొత్తం 1,029 మందిలో 1,005 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు,24 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో 03 పరీక్ష కేంద్రాలలో నీట్ పరీక్ష శాంతియుత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించబడిందని కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకటేష్, ప్రిన్సిపాల్స్, సంబంధిత అధికారులు, తదితరులు,పాల్గొన్నారు.



## ఈనెల 7న వికారాబాద్ పట్టణానికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, -అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రాక

**తాండూర్ మే 4 ప్రజా జ్యోతి :** డాక్టర్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 7న కాంస్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వి కిరణ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలోని ఇందిరా చౌక వద్ద చలో వికారాబాద్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 07 బుధవారం ఉదయం 11 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ మహోత్సవ వేడుకకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ లు హాజరుకానున్నారని చెప్పారు. ఇట్టి కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి లు కూడ హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఇట్టి కార్యక్రమము ఎంకేపల్లి అంబేద్కర్ చౌరస్తా వికారాబాద్ నందు జరుగుతుందని పేర్కొన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తాండూర్ నియోజకవర్గం లోని అంబేద్కర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కిరణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ అంబేద్కర్ కమిటీ మెంబర్ కందనెల్లి అంబేద్కర్ ప్రెసిడెంట్ పల్లె జనార్ధన్, జి శ్రీనివాస్, షేక్ సలాం, శీను, శ్రీనివాస్ రెడ్డి, సర్దార్, కే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రచయిత ఊహకు కందికొండ రామస్వామి పురస్కారం

**నాగర్ కర్నూల్, టౌన్ - మే 04 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో హాల్ లో ఆదివారం నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వరంలో కందికొండ రామస్వామి జాతీయ పురస్కార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా బల్కావ్ బ్యాక్ ప్యాక్ కథలు,పుస్తక రచయిత శ్రీ ఉహ కు కందికొండ రామ స్వామి స్మారక జాతీయ పురస్కారం అందించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే డా.కుచుకుళ్ల రాజేష్ రెడ్డి,ఎమ్మెల్సీ గోరటి వెంకన్న,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి పాల్గొన్నారు.



## ఘనంగా ఎంపీ డీ కే అరుణమ్మ పుట్టినరోజు వేడుకలు





**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 4:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు ఎంపీ డీకే అరుణమ్మ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నాకు పుట్టినరోజు తెలిపిన ప్రతి కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు అంటూ బిజెపి పార్టీ బడుగు బలహీన వర్గాలకు వెన్న అంటూ ఉంటూ ప్రతి కార్యకర్తకు నాయకులకు ఎల్లవేళలా కాపాడుతూ ఉంటుందని ఆమె అన్నారు. బిజెపి పార్టీ కార్యకర్తలు గానీ నాయకులం కానీ గుండెల్లో పెట్టుకుంటుందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రమంతా సుభిక్షంగా వర్ధిల్లుతుందని తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని ఆమె తెలిపారు. ఎంపీ డీ కే అరుణమ్మ. పుట్టినరోజు వేడుకల్లో మహబూ నగర్ జిల్లాలోని వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు గ్రామాల నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల యాదయ్య ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మడుగు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## పాలెం దర్గా ను సందర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్, టౌన్ - మే 04 ప్రజా జ్యోతి :** బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో ప్రసిద్ధ దర్గాను ఆదివారం ఎమ్మెల్యే డా.కుచుకుళ్ల రాజేష్ రెడ్డి దర్శించారు.అనంతరం శ్రీ గాయత్రి పాఠశాలలో జమాత్ ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో 13 సంవత్సరాల నుండి 24 సంవత్సరాల మైనార్టీ విద్యార్థులకు నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ విద్యా అవగాహన సదస్సులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జహంగీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నజీర్,రాములు,ఖలీల్, రామకృష్ణ,ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

## కోస్గి బస్టాండ్ లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు: ఎస్సై బాలరాజు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే04:** నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కోస్గి బస్టాండ్ లో దొంగతనాలు నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కోస్గి ఎస్సై బాలరాజు తెలిపారు.ఆదివారం రోజు కోస్గి బస్టాండ్ లో ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, బస్టాండ్ లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడంతో పాటు బస్టాండ్ లో నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ గారు తెలిపారు. ప్రజలు ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని మరియు తమ విలువైన బంగారు వస్తువులను బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని మరియు అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు.



# భక్తిశ్రద్ధలతో నాభిశీల బొడ్రాయి ప్రతిష్టాపన

**-పాల్గొన్న అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్**

**నాగర్ కర్నూల్ మే 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** అచ్చంపేట పట్టణ కేంద్రంలో శ్రీ శ్రీ మా త్రిపుర సుందరి స్వరూపమైన గ్రామ బొడ్రాయి నాభిశిలప్రతిష్ట కార్యక్రమంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ ప్రత్యేక పూజలు గావించారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలోని పోచమ్మ తల్లి నూతన ఆలయం ప్రారంభోత్సవ కాలంలో కార్యక్రమంలో హాజరై భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు గావించి, అచ్చంపేట నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి యొక్క దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరారు. బొడ్రాయి పండుగ సందర్భంగా వచ్చిన ప్రజలతో పాటు ఆడపడుచులకు బొడ్రాయి పండుగ ప్రత్యేక శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ తెలిపారు. అచ్చంపేట పట్టణ కేంద్రంలో అంగరంగ వైభవంగా బొడ్రాయి పండుగ ప్రతిష్టాపన నిర్వహించిన కమిటీ సభ్యులకు ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు ఆయన తెలిపారు. అదేవిధంగా బొడ్రాయి పూనమ్ ప్రతిష్టలో భాగంగా ఆడపడుచులు. ఎంతోభక్తిశ్రదాలతో బోనాలు తీసుకొని వెళ్లి నైవేద్యాలు సమర్పించారు. అంతకుముందు బొడ్రాయి పూనమ్ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా హాజరైన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ కి కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, మాజీ జెడ్పిటిసి రాంబాబు నాయక్, కౌన్సిలర్ అంతటి శివ నాయకులు అమిరుద్దీన్ టిఆర్ఎస్ శ్రేణులు తదితరులు ఉన్నారు

# అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం



**నాగర్ కర్నూల్ మే 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో బొడ్రాయి పూనం ప్రతిష్ట శ్రీ పోచమ్మ తల్లి విగ్రహం కార్యక్రమాలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు ముఖ్య అతిథులుగా బొడ్రాయి పూనమ్ ప్రతిష్ట లోహాజరై, బొడ్రాయి నాభిశిలకు ప్రత్యేక పూజలు గావించారు, అదేవిధంగా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ప్రతి ఇంటి నుంచి ఆడపడుచులు సాయంత్రం బోనాలు తీస్తూ, ఎంతో ఆకర్షణంగా నిలిచారు, బొడ్రాయి పూనం ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా వేలాదిగా భక్తులు తరలివచ్చి ఎంతో నిష్ట భక్తి శ్రద్ధలతో బొడ్రాయి నాభిశిలను దర్శించుకున్నారు. పట్టణ కేంద్రంలో అన్ని రోడ్లన్నీ జనసంద్రంగా మారి ఎంతో శోభ సంతరించుకున్నది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, పోకల మనోహర్, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, ప్రముఖ కవి గాయకుడు బిజెపి రాష్ట్ర నాయకుడు మండికారి బాలాజీ, దమ్ముజు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ రామనాథం, గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామకృష్ణారెడ్డి, ఆకుల వెంకటేష్, భగీరత్ నాథ్, బొడ్డుపల్లి యాదయ్య, గౌరీ శంకర్ శ్రీధర్ ,రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భగీరథ జయంతి

**-సగర సంగం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**

**-ప్రధాన కూడళ్ళ లో జయంతి ఉత్సవాలు**

**-సగరులకు ఆదర్శం భగీరథుడు**

**-సంగం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీను**



**నాగర్ కర్నూల్, మే 04 ప్రజా జ్యోతి :** భగీరథ జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం ర్యాలీ నిర్వహించి భగీరత జయంతి ఉత్సవాలు సగర సంగం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. భగీరథ జయంతిని సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడలితోపాటు హౌసింగ్ బోర్డ్ తదితర ప్రాంతాలలో భగీరథ చిత్రపటాలకు నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించిన భగీరథ జయంతి కార్యక్రమంలో సగర సంఘం బాధ్యులు ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా సగర సంగం జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శీను ఆధ్వర్యంలో భగీరథ జయంతి జరుపుకోవడం జరిగింది.అదేవిధంగా నాగర్ కర్నూల్ సగర సంగం కార్యాలయం నుంచి హౌసింగ్ బోర్డ్ వరకు హౌసింగ్ బోర్డు నుండి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా భగీరథ జయంతిని జరుపుకోవడం జరిగింది.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అల్లం రాములు,రాష్ట్ర మహిళా సంఘం జనరల్ సెక్రెటరీ అతినారపు విజయలక్ష్మి పాల్గొన్నారు.

# పంచాయతీల్లో పైసల్లేవ్!

గ్రామాల అభివృద్ధికి సరిపడే నిధులు.. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం గ్రా మాలు కొట్టుమిట్టాడుతున్నాయి. గత ఆగస్టు నుంచి నిధులు విడుదల కాకపోవడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదల చేయకపో దంతో గ్రామ కార్యదర్శులు ఆర్థికంగా చతికిలబడ్డారు. చేసిన పనులకు బిల్లు లు రాక ప్రత్యేక అధికారులు తీవ్ర ఇబ్బ ందులు ఎదుర్కొంటున్నారు. పంచా యతీల్లో ప్రస్తుతం పారిశుద్ధ్య కార్మికు లకు జీతాలు ఇవ్వని పరిస్థితి నెల కొంది. నిధుల కొరత కారణంగా గ్రామాల్లో సమస్యలు కుప్పలు తెప్ప లుగా పెరుకుపోయాయి. ట్రాక్టర్లలో డిజిల్ లేకపోయినా వాటి ఫలితం ప్రజలు అనుభవించక తప్పని పరిస్థితి లు నెలకొన్నాయి. ఇంతకాలం కార్య దర్శిలు సొంతంగా వేచించిన ఖర్చులు తిరిగి రాక రాక పోగా, నగదు చెల్లించ కుండా సామాగ్రిని ఇచ్చేందుకు షా పుల నిర్వాహకులు నిరాకారిస్తుండడం తో ఎక్కడిపనులు అక్కడే నిలిచిపోయే పరిస్థితి నెలకొంది.

**15వ ఆర్థిక సంఘం నిధులు ఇవ్వని కేంద్రం**

ప్రతి గ్రామపంచాయతీకి కేంద్ర ప్రభు త్వం అభివృద్ధి కోసం నిధులు మం జూరు చేస్తుంది. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కావలసి ఉన్న, పంచాయతీల్లో పాలకవర్గాలు లేనందున నిధులు విడుదల చేయ లేమంటూ కేంద్రం తేల్చి చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో పంచా యతీ ఎన్నికలు నిర్వహించి ఉంటే కేం ద్రం నిధులు సక్రమంగా విడుదలై ఉం దేవి. పంచాయతీ పాలకవర్గాలగడువు ముగిసి దాదాపు రెండేళ్లు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించ దంలో తాత్సారం చేస్తుంది.. గ్రామాల్లో పారిశుద్ధం, అభివృద్ధి పనులు చేపట్టేందుకు సరిపడా నిధులు లేక గ్రామాల పరిస్థితి అస్తవ్యస్తంగా త యారయింది. ప్రభుత్వం నుంచి నిధు లు విడుదల కాకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్ల మరమ్మతు పనులు చేయలేని పరిస్థితి నెలకొంది. సొంతం గా గ్రామపంచాయతీలు జమ చేసు కున్న పండును కూడా వినియోగించు కోలేని దీన్నమైన పరిస్థితులు నెలకొ న్నాయి. గ్రామాలలో వివిధ పనులు చేపట్టేందుకు అవసరమైన డబ్బుల కోసం చెక్కులు డిపాజిట్ చేస్తే పాస్ కావడం లేదని చెబుతున్నారు. ఓవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడు దల చేయకపోగా, మరోవైపు తాము వసూలు చేసి డిపాజిట్ చేసిన సొమ్ము ఫ్రిజ్ కావడంతో ఇబ్బందులు తప్పడం లేదు. పంచాయతీల్లో పాలకవర్గం ముగిసిన నాటి నుంచి రోజువారి పారి శుద్ధం, ట్రాక్టర్లలో డీజిల్ పోయడం, పోటికి మరమ్మతులు, క్లీడింగ్, బయో టెక్స్, పాగింగ్, తదితర సామాగ్రి కోసం దుకాణాల్లో ఖాతాలు పెట్టా మని, మళ్లీ సామాగ్రి ఇచ్చేందుకు నిరా కరిస్తున్నారని ప్రత్యేక అధికారులు పేర్కొంటున్నారు. పెండింగ్ లో ఉన్న చెక్కులను వెంటనే క్లియర్ చేయడంతో పాటు ట్రెజరీకి అనుసంధానం లేకుం డా చెల్లింపులు జరిపేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ఉన్నత అధికారులను కోరుతున్నారు. గ్రామాల సమస్యలపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి, అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఉపశమనం కాదు.. ఊపిరి తీస్తున్నారు

మేడ్చల్ జిల్లాలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న శ్రద్ధా వ్యసన విముక్తి(డీ-అడిక్షన్) కేంద్రంలో నల్గొండకు చెందిన పాండు నాయక్(30) చికిత్స పొందుతూ రెండు రోజుల కిందట మరణించాడు. అనుమానంతో తనిఖీలు నిర్వహించిన వైద్యారోగ్యశాఖ అధికారులకు విస్తుగొలిపే విషయాలు తెలిశాయి. నిర్వాహకుడు గతంలో తాను కూడా వ్యసనాల భారీన పడి డీ అడిక్షన్ సెంటర్లో చికిత్స తీసుకున్నాడు. అనంతరం అతనే అనుమతి లేకుండా అర్హత లేకున్నా డీ- అడిక్షన్ సెంటర్ను నిర్వహిస్తూ బాధితుల నుంచి అందిన కాడికి సొమ్మును కాజేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఇతనొక్కడే కాదు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కూకట్పల్లి, ముషీరాబాద్, ఖైరతాబాద్, ఎల్బీనగర్, మల్కాజిగిరి, మియాపూర్, దిల్షుఖ్నగర్, అమీర్పేట బంజారాహిల్స్, సికింద్రాబాద్ వంటి ప్రముఖమైన ప్రాంతాల పాటు జీహెచ్ఎంసీ చుట్టూ చాపకింద నీరుల ప్రైవేట్ డీ- అడిక్షన్ సెంటర్లు విస్తరించాయి.

**లక్ష వరకు వసూలు..**

నిత్యం ఉరుకుల పరుగుల జీవితం, ఒత్తిడి, చెడు స్నేహం, ఆర్థిక ఇబ్బందులు ఇలా మొదలైన సమస్యలతో సతమతమవుతూ చాలా మంది మత్తుకు బానిసలవుతున్నారు. కుటుంబాలను నాశనం చేసే మత్తు నుంచి బయటపడేందుకు బాధిత కుటుంబాలు డీ %-% అడిక్షన్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. బాధితుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేట్ డీ- అడిక్షన్ సెంటర్ల నిర్వాహకులు వారి నుంచి రూ. 30,000 నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తూ మోసం చేస్తున్నారు.